సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,10 ఏప్రిల్ 2025 8 పేజీలు

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పార్థసారధి

## జిల్లా కలెక్టర్,ఎస్పీ,జేసి,సబ్ - కలెక్టర్ ఏఎస్‌పి హాజరు





**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్ :** ఈనెల 11వ తేదీన ఏలూరు జిల్లాలోని నూజివీడు నియోజకవర్గంలో గలఆగిరిపల్లిలో పలు కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని ఈ సందర్భంగా నిర్వహించే ప్రజా వేదిక సభకు ప్రజలు స్వచ్ఛంధంగా హజరై విజయవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పిలుపునిచ్చారు. బుధవారంఆగిరిపల్లిలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ తదితర అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన ప్రముఖ సంఘ సంస్కర్త సామాజిక న్యాయంకోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు,సాంఘీక అరాచకాలు ఎక్కువగా ప్రభలిన రోజుల్లో కూడా ధైర్యంగా బడుగు,బలహీన,అణగారిన వర్గాలకోసం మహాత్మా జ్యోతిరావుపూలేజయంతిని ఆగిరిపల్లిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా పూలే ఆశించిన ఆశయాలు కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, బలహీన వర్గాల కుటుంబాల కోసంమంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఆహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## తాగునీరు కూడా ఇవ్వలేక పోయిన వైసీపీ ప్రభుత్వం

### కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ప్రభుత్వ విప్ నాయకర్ రూ.2.5 కోట్లతో ఏర్పాటు చేసిన రాపిడ్ ఫిల్టర్ బెడ్ ప్రారంభం

నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్

- మిగతా 2 లో..







# రెచ్చ కొట్టే వ్యాఖ్యలు చెయ్యొద్దు

**– రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించొద్దు**

**– టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆగ్రహం**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** వైసిపి నేతల మాటలు రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారం టూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ధ్వజమెత్తారు. మండలంలోని బుసరాజుపల్లి టీడీపీ క్యాంపు కార్యాలయంలో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాస్ లు కలిసి సభ్యత్వకార్డుల ను ఆయా గ్రామాల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఏలూరులో జరిగిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో నాయకుల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకుల వ్యాఖ్యలు రెచ్చ కొట్టేవిధంగా ఉన్నాయని మండిపడ్డారు. వైసిపి నేతల మాటలు రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసులని గుడ్డలు ఊడదీసి కొట్టడం అనే మాటలు సరైంది కాదని అన్నారు. తెలుగుదేశం వేరు జనసేన వేరు బిజెపి వేరు అంటూ కుట్రలకుకుతంత్రాలకు తెరలేపుతున్నారని తిట్టుకున్నా కలిసి పని చేస్తామని ఆయన అన్నారు. ట్రైకర్ చైర్మన్, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్ష హోదా లేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాట్లాడే అర్హత లేదన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధినిచూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, పారేపల్లి నరేష్, సుంకవల్లిసాయి, మూలిశెట్టి నాగు, జ్వరం విద్యాసాగరిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ముద్దాయికి 6 ఏళ్ల జైలుశిక్ష

**– రూ.55వేలు జరిమానా**

**ఏలూరు,మేజర్న్యూస్ :** ట్రైల్ చిల్డ్రన్ సెక్సువల్ ఆఫ్స యాక్ట్ (పోక్సో) కోర్ట్ న్యాయమూర్తి ఎస్. ఉమా సునంద ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ క్రైమ్ ముద్దాయి గాంచిరి శివ కుమార్ అలియాస్ శివ 35 తూర్పువీధి ఏలూరు అనే అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష,రూ.3వేల జరిమానా.3 సంవత్సరాలు జైలు శిక్ష,రూ.వెయ్యి జరిమానా నిందితుడికి ఒక సంవత్సరం జైలుశిక్ష ,రూ.వెయ్యి జరిమానా విధించారు. బాధితురాలు 15 సంవత్సరాల మైనర్ బాలికకు పరిహారం రూ. 50వేలు ఇప్పించవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. నేరం వివరాలు –2020 సంవత్సరంలో బాధితుడు బాలిక 8వ తరగతిలో ఉన్నప్పుడు,నిందితులు ఆమెను కొట్టాడు, వేధింపులకు గురిచేశారు. 2020 సెప్టెంబర్ 20వ తేదీ రాత్రి 11:45 గంటలకు,బాధిత బాలిక తన బాత్రూంలో స్నానం చేస్తున్నప్పుడు, బాత్రూమ్ కిటికీ గుండా ఒక వ్యక్తి చూస్తున్నట్లు ఆమె కనుగొంది. దానిపై ఆమె బయటకు వచ్చి నిందితుడి నీ గుర్తించిగా నిందితుడు తన వేలిని ఆమెకు చూపించి,ఆమెను బెదిరించి అక్కడి నుండి పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరల 23వ తేదీ రాత్రి 10:30 గంటలకు బాధిత మైనర్ బాలిక ఇంటి ముందు ఒక మద్యం సీసాతో బాధిత మైనర్ బాలికను బెదిరించడంపై 24వ తేదీ ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.రామకోటేశ్వరరావు (ప్రస్తుతం ఏలూరు ఏసీబీ )కి తెలియచేయగా వారు కేసును నమోదు చేశారు. ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరు పరచారు. కేసులో ఛార్జ్ షీట్ను న్యాయస్థానానికి సమర్పించిన అప్పటి ఎస్సై వి.రామకోటేశ్వరరావు ఈ కేసులో వాధనలను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోక్సో కోర్ట్,వి అమరా శ్రీనివాస్,వినిపించి ముద్దాయికి శిక్ష విధించుట కొరకు కోర్టు వారికి సహకరించారు.ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టు ఎదుట హాజరు పరిచిన కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎమ్ సుబ్బారావు ఎస్ఎంటి ఎం.వి రమణ హెచ్సి ఎం శ్రీనివాస్,కోర్ట్ మానిటరింగ్ సెల్ (సిఎంసి)ని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

### పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలి : సీపీఎం నిరసన



**యలమంచిలి,మేజర్ న్యూస్:** పెంచిన వంటగ్యాస్ ధరలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చించినాడ గ్రామంలో పెంచిన గ్యాస్ ధరలను ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్, మాచవరపు సుబ్బారావు,మహిళా నాయకులు జిల్లెళ్ళ ప్రశాంతి,చెల్లబోయిన కనక దుర్గ, చెళ్ళబోయిన సుశీల,కె.సీత మహాలక్ష్మి, చెల్లుబోయిన చంద్రావతి,మల్లుల పుల్లారావు. తదితరులు పాల్గొన్నారు.

### 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆధునిక భారత ప్రథమ సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ ఆర్ పేట లోని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య గ్రంథాలయంలోజరుగుతుంది. కనుక బీసీ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు కో కన్వీనర్ ఆగోల్ల కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పిజిఆర్ఎస్ పిటిషన్లు త్వరిత గతిన పూర్తి చేయాలి

**– రీ సర్వే పారదర్శకంగా జరగాలి**

**– ఆన్లైన్ ద్వారా వాటర్ టాక్స్ కలెక్షన్లు ప్రారంభించాలి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిజిఆర్ఎస్, రెవిన్యూ సదస్సులు, రీ సర్వే, ఇళ్ళ పట్టాలు, వాటర్ టాక్స్, ఐ వి ఆర్ ఎస్, తదితర రెవెన్యూ అంశాల ప్రగతిపై బుధవారం జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తహాసిల్దార్లు,డిప్యూటీ సర్వేయర్లలతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని పిజిఆర్ఎస్లో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రెవిన్యూ, రీసర్వేలకు సంబంధించి 2,823 దరఖాస్తులు అందగా 1,971 పరిష్కరించడం జరిగిందని, 706 పరిష్కార దశలో ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమన్వయంతో పనిచేసి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల పట్టాలు లబ్ధిదారుల రీ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పగడ్బందీగా పూర్తి చేయాలని తహాసిల్దారులను ఆదేశించారు.రీ సర్వే పనులను వేగవంతంగా నిర్వహించి, ఈ నెలాఖరు నాటికి నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తహాసిల్దారులను ఆదేశించారు. ఆన్లైన్ వాటర్ టాక్స్ కలెక్షన్లు వెంటనే మొదలు పెట్టాలని అన్నారు. జిల్లాలో చేపట్టవలసిన ఇరిగేషన్ పనులు చాలా ఉన్నాయి. ఆయా పనులను ఇప్పుడు చేపట్టకపోతే వర్షాకాలంలో ఇబ్బంది పడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వరు,కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి,రెవెన్యూ డివిజనల్ అధికారులు దాసిరాజు,కతీబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, డిప్యూటీ సర్వేయర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎం.సన్యాసిరావు,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు కూడా ఇవ్వలేక పోయిన వైసీపీ ప్రభుత్వం

**నరసాపురం రూరల్, మేజర్న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మించిన రూరల్ వాటర్ వర్క్స్ రాపిడ్ ఫిల్టర్ బెడ్స్ను కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ప్రభుత్వ విప్, బొమ్మిడి నాయకర్ లు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందించడంలో గత వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకాన్ని సక్రమంగా వినియోగించకపోవడం వల్లే రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించలేకపోయారని విమర్శించారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని వేగంగా అమలు చేసి, ప్రతి ఇంటికి తాగునీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నదన్నారు.ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి సి యస్ ఆర్ నిధుల కింద రూ.72 లక్షల మంజూరు చేయటంజరిగిందని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామ రాజు ,బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్ ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, సర్పంచ్ తిరుమణి వెంకట రాజు, పులపర్తి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వాతాడి ఉమా, వలవల నాని, నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పార్ధసారధి

మొదటిపేజి తరువాయి

నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో పర్యటించనున్నట్లు మంత్రి పార్ధసారధి చెప్పారు.ఆరోజు ప్రత్యేకంగా చేతివృత్తుల వారు, నాయి బ్రాహ్మణులు కానీ, గొర్రెల కాపరులు గానీ, రజకులు గానీ, తదితర కుల వృత్తులమీద ఆధారపడి జీవిస్తున్న వారి పనిస్థలాలకు వెళ్లి కుటుంబాలను పరామర్శించివారి వృత్తుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని ఏ విధమైన ఆలోచన చేస్తే మేలుజరుగుతుందో తెలుసుకుని వారితో చర్చించేందుకు కొంతసమయాన్ని ముఖ్యమంత్రి కేటాయించు న్నారు.అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. ఆ సభకు ప్రజలంతా స్వచ్ఛంధంగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధ సారధి విజ్ఞప్తి చేశారు.ఆదే విధంగా నూజివీడు నియోజకవర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

రిజర్వాయర్లను తలపించే పెద్ద చెరువులు ఈ ప్రాంతంలో ఉన్నాయని వాటికి లిఫ్టు సౌకర్యం కల్పిస్తే సుమారు 25 ఎకరాలకు సాగునీటి సమస్య లేకుండా సాగుచేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. గత 5 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఎన్ఎస్ పి కాల్వను నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రాంత రైతులకున్న హక్కులను కూడా పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ విషయంపై తెలంగాణ నీటిపారుదల శాఖా మంత్రితో మాట్లాడి నీరురావడానికి కృషి చేశామన్నారు. అయితే ఎన్ ఎస్ పి కాలువను అభివృద్ధి పరిచేందుకు, మైనర్ ఇరిగేషన్ రిహాబిలిటేషన్ ప్లాన్ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా రహదారి వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూజివీడు చుట్టుప్రక్కల రింగురోడ్డు ఏర్పాటుకు ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఆయన చెప్పారు. ఆగిరిపల్లిలోని వ్యాగ్రేశ్వర నరసింహస్వామి ఆలయ అభివృద్ధి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లతామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ రాహిత్యం మూలంగా రాష్ట్రం అప్పులపాలైయిందని, దీనిని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా వేదిక సభ అనంతరం 5వేల మంది కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై తగు మార్గనిర్దేశం చేస్తారని మంత్రి కొలుసు పార్ధ సారధి తెలిపారు.

# స్కానింగ్ సెంటర్‌లపై ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌ఓ



భీమవరం,మేజర్‌న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి.గీత బాయి మంగళవారం భీమవరం పట్టణంలోని మధు చలపతి యూరాలజీ స్కానింగ్ కేంద్రము మరియు వజ్ర హాస్పిటల్ స్కానింగ్ కేంద్రములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నిర్వహణ, నిబంధనలు పాటింపుపై సమీక్ష జరిపారు.డాక్టర్ గీతా బాయి మాట్లాడుతూ, అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కేంద్రాలు మొదటగా ఏపీ ఏపీఎంసీఈ చట్టం ప్రకారం నమోదు అయ్యి, అనంతరం పీసీ అండ్ పీఎన్డీటీ చట్టంలో కూడా నమోదు కావాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. అటు, ఇప్పటి వరకూ ఏపీ ఏపీఎంసీఈ చట్టంలో నమోదు కానివారు తక్షణమే నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరిఅనుపత్రుల్లో ఒకే ఒక బెడ్ ఉన్నా సరే ఫైర్ డిపార్ట్మెంట్ నుండి ఎన్‌ఓసీ తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ గీతా బాయి తెలిపారు. అలాగే, ఫైర్ ఎన్‌ఓసీ ను సకాలంలో రెన్యూవల్ చేయాలన్నారు.లింగ నిర్ధారణ ప్రకటనలపై గట్టి హెచ్చరికలింగ నిర్ధారణ పరీక్షలు లేదా వాటిని ప్రోత్సహించే ప్రకటనలు చేయడం పీసీపీఎన్డీటీ చట్టం – 1994 మరియు నిబంధనలు – 1996 ప్రకారం నిషిద్ధమని, ఈ విధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం లింగ నిర్ధారణను ప్రోత్సహించే గోడ పత్రికలు, హోర్డింగులు, ప్రకటనలు పూర్తిగా నిషిద్ధమని పేర్కొన్నారు.ఘోరమైన శిక్షలు–ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన మొదటి తప్పుకే 3–5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 నుండి రూ. 1,00,000 వరకు జరిమానా, అలాగే భారత వైద్య మండలి నుండి వైద్య ధృవీకరణ పత్రము 5 సంవత్సరాలపాటు రద్దు చేయబడుతుందని ఆమె తెలిపారు. అదే తప్పును మళ్లీ చేస్తే 5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1,00,000 జరిమానా, అలాగే వైద్య ధృవీకరణ పత్రము శాశ్వతంగా రద్దు అవుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల నేపథ్యంలో జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, చట్టాలను పాటించడంలో నిర్లక్ష్యం చేయరాదని డాక్టర్ గీతా బాయి స్పష్టం చేశారు.

## 20 సూత్రాల కమిటీ చైర్మన్ దినకరన్ రాక



భీమవరం,మేజర్ న్యూస్ : ఏప్రిల్ 10వ తేదీన జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం భీమవరం పట్టణానికి విచ్చేసిన 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు అధికారులు స్వాగతం పలికారు.విష్ణు కాలేజీ అతిథి గృహం నందు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికిన తహసిల్దార్ రావి రాంబాబు, సిపిఓ కె.శ్రీనివాసరావు, తదితరులు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



భీమడోలు,మేజర్‌న్యూస్: గ్రామాలను పర్యావరణహితంగా, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందుబాటులో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని , భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద భీమడోలు, దెందులూరు మండలాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, నిర్వహణపై రెండు రోజుల అవగాహన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. దీనిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ , చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణతో పాటు, గ్రామాలను పర్యావరణ పరిరక్షణ గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయటం ఇతర కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు క్లాత్ మిత్ర, గ్రీన్ అంబాసిడర్ల సేవలు కీలకమని అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించిన భీమడోలు పంచాయతీ విస్తరణ అధికారి .సుందరి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల జిల్లా సమన్వయకర్త జి. ప్రసంగి రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తడి ,పొడి చెత్తలను వేరు,వేరుగా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. తడి చెత్తను వినియోగించి పంచాయతీలకు ఆదాయ వనరులుగా మార్చే వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేయాలని కోరారు. ప్రతి గురువారం వీటిని అమ్మడంతో పాటు, పొడి చెత్త సేకరణ సందర్భంగా సేకరించిన వాటిలో , ఇతరులకు ఆసక్తిగల వస్తువుల అమ్మకాలను చేపట్టి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సూచించారు.

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘ అధ్యక్షులు బి.హరి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బుధవారం స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరి కుమార్ మాట్లాడుతూ 2018 జూలై 1 నుంచి రావలసిన డిఆర్ ఏరియర్స్ ను చెల్లించాలన్నారు .11వ పిఆర్సి ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలన్నారు .2019 జనవరి 12 నుండి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 7% నుండి 12% నుండి 15% కు రెస్టోరేషన్ చేయించాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు .అన్ని రకాల వ్యాధులకు వైద్య సదు పాయాలు అన్ని హాస్పిటల్స్ లో కలిగించాలన్నారు. మెడికల్ రీయంబర్స్మెంట్ మొత్తాన్ని రెండు లక్షల నుండి 5 లక్షలకు పెంచాలన్నారు. పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసే లోగా 30% ఇంటరిమ్ రిలీఫ్ ప్రకటించి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దాసరి నాగేశ్వరరావు, వైవి సత్యనారాయణ ,గరికిపాటి సుబ్రహ్మణ్య శర్మ , వీకే వీరారావు, ఎం అర్జున్ రావు, ఎండి ముస్తఫా, బి. సత్యనారాయణ రాజు, ఓ కృష్ణకుమారి ,కె రామలక్ష్మి, సుజాత, కే వెంకటేశ్వరరావు, కే సత్యనారాయణ ,పి వెంకట పాపారావు, బి శ్రీధర్, కే సుబ్బారావు, జివి రంగారావు, ఆంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు క్రీడా వస్తువులు బహుకరణ



పెంటపాడు, మేజర్‌న్యూస్ : పెంటపాడు మండలం కోపల్లె గ్రామానికి చెందిన జాతీయ సీనియర్ వాలీబాల్ ప్లేయర్ దంతులూరి శ్రీనివాసరాజు ఈ రోజు పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ స్కూల్ విద్యార్థులకు సమ్మర్ వాలీబాల్ కోచింగ్ నిమిత్తం, విద్యార్థులలో వాలీబాల్ క్రీడ మీద ఆసక్తి, నైపుణ్య పెంపొందించే ఉద్దేశంతో రెండు వాలీబాల్, నెట్, ఒకటి పడ్ స్కూల్ టీచర్ నల్లి పోసియ్యకి అందజేశారు.క్రీడ వస్తువులు బహుకరించిన శ్రీనివాసరాజు నీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కే.లక్ష్మణరావుస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ రాజేష్ ఉపాధ్యాయులు అభినందించారు.

# రీసర్వేకు సంబంధించిన రికార్డుల సిద్ధం చేయాలి

### అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



తాడేపల్లిగూడెం/పెంటపాడు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే ప్రప్రథమంగా తాడేపల్లిగూడెంలో చేపట్టిన రీసర్వే పైలట్ ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ ఐఎస్ఎఫ్ అధికారి డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ సెక్రెటరీ కునాల్ సత్యార్థి ఏప్రిల్ 11వ తేదీన తాడేపల్లిగూడెం రానున్న సందర్భంగా రీసర్వేకు సంబంధించిన సమాచారాన్ని సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, రెవిన్యూ, సర్వే అధికారులతో సమావేశమైకేంద్ర ప్రభుత్వ అధికారి పర్యటన సంబంధించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాయింట్ సెక్రటరీ పరిశీలన ప్రాంతాలు సంబంధించి, రీసర్వే చేసిన రికార్డులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రీసర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్న యజమానులతో డిజిటలైజేషన్ ఫలితాలు త్వరితగతిన అప్డేట్ చేయాలని అన్నారు. రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో గతంలో ఉన్న సమస్యలు రికార్డులలో ఆధునికరించడం వలన ఎన్ని సమస్యలు పరిష్కరించటం జరిగినదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారి రైతులను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారి పర్యటించే ప్రాంతాల వివరాలను సంబంధిత ప్రాంతంలోని ప్రజలకు, రైతులకు ముందుగా సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. సర్వే కి సంబంధించిన సరైన వివరాలను తెలియజేసే విధంగా రికార్డులు కచ్చితంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ తాడేపల్లి గూడెం మున్సిపాలిటీలో విలీనం అయ్యే పెంటపాడు మండలంలోని దర్శిపర్రు గ్రామంలోని అగ్రికల్చర్ ల్యాండ్ రీ సర్వే పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. సర్వేకి సంబంధించిన రికార్డులు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, తహసీల్దార్లు ఎం.సునీల్ కుమార్, ఎం.సితారత్నం, మున్సిపల్, రెవిన్యూ,సర్వే అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం



కైకలూరు,మేజర్‌న్యూస్: కైకలూరు మండలం వరహాపట్నం గ్రామానికి చెందిన కామినేని వెంకటరత్నం (మునసబు) కాశీ అన్నపూర్ణ కుమారుడు కామినేని రాంగోపాల్ (గోపి )ఆధ్వర్యంలో వరహాపట్నం గ్రామంలో వారి రైస్ మిల్లు వద్ద వేసవికాలానికి పేదల ధహార్తిని తీర్చాలని సహృదయంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి సీనియర్ నాయకులు కమ్మిలి విఠల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేసినారు.ఆయనమాట్లాడుతు గోపిచలివేంద్రంఏర్పాటు చెయ్యడం చాలా అభినందనీయము ఇంతటి సేవా భావం కలిగివున్న గోపికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉప్పలపాటి జయదేవ్, జక్కుల విజయ్ కుమార్, పళ్లెం అగస్టీన్ పళ్లెం చిన్ని, గోట్రూ పాల్ పాట్రిక్, యాలవర్తి శివాజి, కాగితాల విజయ్ కుమార్, పామర్తి రాంబాబు, మానికొండ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే నాయకర్ పూజలు



నరసాపురం,మేజర్‌న్యూస్ : పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ బాబు త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం మొగల్తూరు రోడ్ లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రత్యేక పూజలు చేశారు.సింగపూర్ టొమాటోస్కూల్‌లో జరిగిన అగ్నీ ప్రమాదంలో గాయపడ్డ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదల మార్క్ శంకర్ బాబు, వారితో పాటు మిగిలిన 18 మంది చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి మార్క్ శంకర్ పేరు మీద ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ఎప్పుడూ దేశంబాగుండాలని, సమాజం బాగుండాలని పదిమంది మంచి కోరే పవన్ కళ్యాణ్ ఇంట ఇలా జరగటం బాధాకరమన్నారు. కష్టాల్లో ఉన్నవారిని సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న వారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే మెగా ఫ్యామిలీ లో ఇలాంటి ప్రమాదం జరగడం పట్ల రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఆవేదన ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎంకు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు భగవంతుడు ఎప్పుడూ అండగా ఉంటాడని వారికి అంతా మంచే జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. గతంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేని సమయంలో వారికి అన్నం పెట్టి పవన్ కళ్యాణ్ ఆదుకొని వారికి అండగా నిలబడ్డారని, ఆ మంచితనమే ఇప్పుడు ఆయన బిడ్డను సింగపూర్ అగ్నిప్రమాదంలో భవననిర్మాణ కార్మికులు కాపాడడానికి కారణమైందని ఆయన గుర్తు చేశారు. ప్రమాదంలో గాయపడ్డ చిరంజీవి మార్క్ శంకర్‌కు ఆఆంజనేయస్వామి స్వామి వారి కృపతో పాటు రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంగా మన ముందుకు తిరిగి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలోనాయకులు బొమ్మిడి సునీల్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలపల నాని,కోపల్లి శ్రీనివాస్, చెన్నం శెట్టి నాగు, పిల్లా శ్రీహరి, పోలిశెట్టి సాంబా, గుగ్గిలపు శివరామకృష్ణ, అడ్డాల బాబీ,యాతం మహేష్ పొన్నమండ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓహెచ్‌ఆర్‌లు పూర్తిగా నింపాలి -కమిషనర్ అంజయ్య

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** వేసవి కాలం కారణంగా తాగునీటి ఎద్దడి రాకుండా పట్టణంలోని ఓహెచ్‌ఎస్‌ఆర్ లు పూర్తిగా నింపాలని మున్సిపల్ అధికారులకు కమిషనర్ ఎం అంజయ్య ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తాగునీరు సరఫరా చేసే కొళాయి చెరువు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వార్డు పర్యటనలో భాగంగా చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ నుండి చెత్త సేకరణ బాగానే జరుగుతుందని, కానీతడి,పొడి చెత్తవేరు చేసే ప్రక్రియ మందకొడిగా జరుగుతోందన్నారు. వినియోగించిన కొబ్బరి బొండాలు, మొక్కజొన్న వంటి వ్యర్థ పదార్థాలు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు వస్తే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో డి ఈ ప్రవీణ్ చంద్ర .ఏ ఈ .దుర్గా కిషోర్ సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా గృహ నిర్మాణాల పూర్తికి చర్యలు

## ఎంపీడిఓ పద్మావతి దేవి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలంలో గృహ నిర్మాణ సంస్థ ద్వారా చేపట్టిన నిర్మాణాలను, ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రతిపాదనలను సిద్ధం చేసినట్టు భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. వచ్చేనెల 31వ తేదీలోగా గృహ నిర్మాణాల ప్రగతిని లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు దీనికి అదనంగా అమలు చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ మేరకు లబ్ధిదారుల చైతన్యపరిచేందుకు గ్రామాల వారీగా డ్వాక్రా సంఘాలు, ఇతర శాఖల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ మేరకు బుధవారం గుండుగొలను గ్రామ సచివాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

కార్యక్రమానికి గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఎఇ. చైతన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 31వ తేదీలోగా మండల వ్యాప్తంగా వివిధ దశలలో నిర్మాణాలు గల 250 గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వీటిలో ఇంతవరకు 89 గృహ నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు. అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధికారి మాట్లాడుతూ, గృహ నిర్మాణ సంస్థ జిల్లా స్థాయిలో గృహ నిర్మాణాల కోసం చేపట్టిన వెంచర్లలో, అతిపెద్దదిగా నమోదైన వెంచర్లలో గుండుగొలను ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. దీనిలో సుమారు 800 వరకు నిర్మాణాలను పూర్తి చేయవలసివుందన్నారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని, అయినప్పటికీ ఇంతవరకు 300 నిర్మాణాల మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన వాటిలో కనీసం గా 50శాతం వివిధ దశలలో ఉన్న ప్రమాణాలు నిర్మాణాలను పూర్తి చేసేందుకు గృహనిర్మాణసంస్థ సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు.

దీనిలో భాగంగా ఇటీవల కాలంలో వివిధ సామాజిక వర్గాల వారీగా అదనపు రుణాల మంజూరుకు ముందుకు వచ్చిన విషయంపై విస్తృతస్థాయిలో ప్రచారం చేశామన్నారు. ఈ మేరకు 203 మంది గృహనిర్మాణ సంస్థలబ్ధిదారులు ఆసక్తి కనపరిచారని తాము నిర్వహించిన డ్వాక్రాసంఘాల సహకారంతో సర్వేలో తేలిందన్నారు. దీనిలో భాగంగా వివిధ దశలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తమకు ప్రభుత్వం కేటాయించిన అదనపు రుణ సౌకర్యంతో నిర్మాణాలను పూర్తి చేసుకునే అవకాశాలను పరిశీలించమన్నారు. దీనితో కూడా నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఆసక్తిఉన్నప్పటికీ, నిధులు చాలక ఇబ్బంది పడే వారి గుర్తింపు సర్వేను డ్వాక్రా సంఘాలద్వారా చేపట్టామన్నారు. దీనిలో భాగంగా గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని చెల్లించిన వారికి, రెండవ విడతగా నిర్మాణాలకు అవసరమైన మొత్తాలను రుణాలుగా తీసుకున్నందుకు అవకాశాన్ని కల్పించామన్నారు. దీని ద్వారా. గృహ నిర్మాణాలు గుండుగొలను గ్రామంలో ఆశించిన స్థాయిలో పూర్తయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గుండుగొలను అవగాహన కార్యక్రమం విజయవంతమయితే మండల వ్యాప్తంగా ఇదే కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

# గ్రామాల్లో పౌష్టికాహార పక్షోత్సవాలు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మ కంగా చేపట్టిన 7 వ పౌష్టికాహార పక్షోత్సవాలను ఈ నెల8వ తేదీ నుండి 22వ తేదీ వరకు మండలంలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లో విలేజ్ లెవెల్‌లో జరగనున్నాయని సిడిపిఓ ఇందిరా అన్నారు. బుధవారం మండలంలోని ఆర్యపేట, మేడపాడు గ్రామాల్లో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ ఇందిర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులపాటు గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల పాటు పౌష్టికాహారం తీసుకోవడానికి శ్రద్ధ వహించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎండి హసీనాఅంగన్వాడీ కార్యకర్తలు కళ్యాణి,జ్యోతి, సుమిత్ర,మహాలక్ష్మి,రజని,రమాదేవి, జ్యోతి, శ్రీలక్ష్మి, శాంత కుమారి, సీత,అనూష తదితరులు హాజరయ్యారు .

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాలు



**కుకునూర్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో గల 90 అంగన్వాడి కేంద్రాల్లోఈనెల 8నుండి 22 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బుధవారం రెండో రోజునల్లకుంట అంగన్వాడి కేంద్రంలో పోషణ పకోడా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి కుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పెరుగుదల పర్యవేక్షణ రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసు న్న పిల్లలు కౌన్సిలింగ్ బలోపేతం చేయడానికి బివిఎఫ్ సి ఎఫ్ పద్ధతులు మరియు వ్యాధి నిరోధక షెడ్యూల్ని తనిఖీ చేయడమున్నా నుండి రెండు సంవత్సరాల పిల్లల్లో గ్రో సందర్శనం చేయడం పోస్కాహారంయొక్క ప్రాముఖ్యతను మొదలైన విషయాలు వారికి వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రమేష్ అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

# 22 వరకు పౌష్టికాహార పక్షోత్సవాలు



**భీమడోలు, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్టు , పూళ్ళ సెక్టర్ పరిధిలో ప్రారంభమైన ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలు ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతాయని, సెక్టార్ పర్యవేక్షకులు నూర్జహాన్ బేగం తెలిపారు. దీనిలో భాగంగా సెక్టార్ పరిధిలోని కురెళ్ళగూడెం , ఇతర గ్రామాలలో బుధవారం కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా సామూహిక సీమంతాలు చేపట్టారు. పురవీధుల్లో అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ పర్యవేక్షకులు మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్వహిస్తున్న పక్షోత్సవాల్లో భాగంగా గర్భస్థ దశ పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు 1000రోజు ల పాటు సంరక్షణపై శ్రద్ధ వహించటం పట్ల అవగాహన , లబ్ధిదారులు స్వయంగా పోషన్ ట్రాక్ లో నమోదు చేసుకోవడం, కమ్యూనిటీ ఆహార కార్యక్రమాలు నిర్వహణ ద్వారా పిల్లలలో పోషకాహార లోపాలను నివారించటం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడం ,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకునే విధంగా సిద్ధం చేయటం తరహా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఇదే క్రమంలో చిరుధాన్యాల వాడకం ,పౌష్టికాహారం పట్ల అవగాహన ,బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించామన్నారు.

# 19న రన్ ఫర్ జీసస్ - యేసుక్రీస్తు సువార్త ర్యాలీపై సమావేశం



నర్సాపురం,మేజర్‌న్యూస్ : రాబోయే ఈస్టర్ పండగ ముందురోజు గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ యేసుక్రీస్తు సువార్త ర్యాలీ సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు.రాయపేట అసెంబ్లీ హాలులో ఆరాధన రన్ ఫర్ జీసస్ కో ఆర్డినేటర్ టిసంజయ్ కిషన్ ఆధ్వర్యంలో జరిగింది.దశాబ్ద కాలం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా దేశంలో పలు ప్రాంతాలలో గుడ్ ఫ్రైడే రోజు కల్వరి సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసు క్రీస్తు ప్రభువు, మూడవరోజు మరణాన్ని జయించి పునరుత్థానం చెందిన ఈస్టర్ రోజును ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంవత్సరము ఈనెల 19న పలువురిని ఆహ్వానించనున్నామని నిర్వాహకులు తెలిపారు. క్రైస్తవులు ఐక్యతకు నిదర్శనంగా జరుగనున్న రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాం లో అన్ని మేన్ లైన్ డినామినేషన్ ,ఇండిపెండెంట్ చర్చిల క్రైస్తవ విశ్వాసులు యువకులు, మహిళలు, ఉద్యోగులు, పాస్టర్లు, బిషప్ లు , ఫెలోషిప్ నాయకులూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రభువు దీవెనలు పొందాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కరపత్రములు,ప్రోగ్రాం రూట్ మ్యాప్ నిర్వహకులు విడుదల చేసారు.వై.పి.ఎఫ్ ప్రెసిడెంట్ పాస్టర్.కె. డానియల్ రాజు అధ్యక్షతన, పాస్టర్ సంజయ్ కిషన్,పాస్టర్ జి.జాన్ రత్నం వి.వి.డి ప్రసాద్, కెఆనందరావు, జిసుధీర్, సి.హెచ్. సురేష్, యమ్ రాజేష్,యన్ రాజ శేఖర్,యమ్ జయ కుమార్,కె. ప్రకాష్, విరమేష్ బాబు,పి రాజేష్ కుమార్, జి ప్రవీణ్,యల్ డేవిడ్,రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.ఈస్టర్ శుభసందేశాన్ని నగరంలో ఒక ర్యాలీగా జరిపి కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ తెలియజేసే ఈ రన్ ఫర్ జీసస్ 10కె మారథాన్ భారీర్యాలీ అనంతరముఅల్పాహారం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమమునకు అధిక సంఖ్యలో క్రైస్తవులు యువత, నర్సాపూర్‌లోని అన్ని పాస్టర్లు ఫెల్లోషిప్స్ పాల్గొంటాయి అని సంజయ్ కిషన్ తెలిపారు .

# నేడే పాలకోడేరులో మెగా ఉచిత వైద్య శిబిరం

**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** పాలకోడేరు కో ఆపరేటివ్ సొసైటీ ఆవరణలో భీమవరం మదర్ వెల్ నెస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ గురువారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సహకార సంఘం సి.ఈ.వో. పివిఎల్ నరసింహరాజు తెలిపారు. ఈ శిబిరం నందు మహిళలకు సంబంధించి, చిన్న పిల్లలకు సంబంధించివైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి, షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారని ఉదయము. 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందని, ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభిస్తారని పివిఎల్ తెలిపారు.

# 13న జరిగే ప్రవేశ పరీక్షలకు అభ్యర్థులు సిద్ధమై ఉండాలి

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుందని ద్వారకా తిరుమల గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐదవ తరగతి ప్రవేశాలకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి గం4:30ల వరకు జరుగుతాయి అన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్లతో పరీక్ష సమయానికి గంట ముందు రావాలని రాణి కోరారు. హాల్ టికెట్లను https://apbragcet.apcfss.in వెబ్సైట్లో డౌన్లోడ్ చేయాలన్నారు.

# పంట కాలువలో చెత్త వేసే వారి మీద చర్యలు

### ఎమ్మెల్యే బొలిశెట్టి హెచ్చరిక



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మిడ్లేవుల్ కాలువ ఆధునీకరణ పనుల గురించి ఈ రోజు దర్శిపర్రు, వల్లూరుపల్లి, రాచర్ల, గ్రామాలలో కాలుష్యం నియంత్రణ కోసం కాలువలో ఎటువంటి వ్యర్థాలు వెయ్యకుండా చూడాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని, కాలువ ఆధునికరణ పనులు చేపట్టాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. కాలువ పూడికలు తీసే సమయంలో రైతులు, గ్రామస్తులు ఇది మనపని - మన సొంత పని అని గ్రహించి పనులు సక్రమంగా చేయించుకునే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని పంట కాలవలో చెత్త వేసే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి, కోలా శేషు వేణి, పేటిన గిరి, గట్టి రామకృష్ణ, కొండ్రెడ్డి సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపుకు సిపిఎం నిరసన



నరసాపురం,మేజర్‌న్యూస్ :కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 22 వార్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం జరిగినఈ కార్యక్రమంసందర్భంగా పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పైన రోజు రోజుకి ధరలు భారాలను మోపుతుందన్నారు. ఒకపక్క విద్యుత్తు బారాలను మరొక పక్క నిత్యవసర వస్తువులు పెట్రోల్ గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతూ ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల పైన వేసిన బారాలను ధరలను తగ్గిస్తామని చెప్పి చేసిన వాగ్దానాలను విస్మరించి నిసుగ్గుగా ధరలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జనసేన టిడిపి మద్దతుతో కొనసాగుతున్న విషయం తెలిసిందే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోలు డీజిల్ నిత్యవసర వస్తువులు ధరలు పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఒక్క మాట కూడా కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించలేదని విమర్శించారు మోడీ ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేస్తూ ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తున్నారనీ ఎద్దేవా చేశారు.బిజెపి కార్పొరేట్ ఆర్థిక విధానాలు ఈ దేశంలో ఉన్న ప్రజానీకానికి నష్టదాయకమైనవనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కోరాడ బద్రి నోములు కొండ బుడి జోగేశ్వరరావు, నాయకులు పొన్నాడ మల్లేష్, కే సోమేశ్వరరావు,కోరాడు పార్వతి,టంకాని సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 13న గురుకుల విద్యాలయాల్లో ప్రవేశ పరీక్షలు

**పెదవేగి,మేజర్‌న్యూస్** సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ప్రవేశాలకు ఈనెల 13వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగనుందని పెదవేగి బాలుర గురుకుల పాఠశాల ఎ కళాశాల ప్రిన్సిపల్ మాడా వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు . 5వ తరగతిలో ప్రవేశానికి ఆరోజు ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం గం. 4.30ని. వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు తమతమ హాల్ టికెట్ను హెచ్ టి టి పిఎస్ ://ఏ పి డి ఆర్ ఏ జి సి ఈ ఏ పి సి ఎఫ్ ఎస్ ఎస్ . ఇన్ /అను వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని వారు కోరారు.

## సిఎం చంద్రబాబు పర్యటనపై వడ్లమానులో ముందస్తు బందోబస్తు చర్యలు

**పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, జెసి, ఏఎస్పి, ఇతర అన్ని శాఖల అధికారులు**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** ఈనెల 11వ తేదీ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో బుధవారం ఏలూరు జిల్లాలోని వడ్లమాను గ్రామంలో అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైసెన్స్ కార్యక్రమంను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, అదనపు ఎస్పీ ఎం. సూర్యచంద్రరావు భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై సమగ్రమైన సమీక్ష , సభా ప్రాంగణం, హెలికాప్టర్ దిగే ప్రాంతం వద్ద అత్యున్నత స్థాయి భద్రతా చర్యలు . ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు కొరకు ఇంటెలిజెన్స్ శాఖ, ఇతర సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో వీఐపీ ప్రొటోకాల్ ప్రకారం ప్రతి అంశాన్ని సమీక్షించారు. సీఎం పర్యటన అత్యంత సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమర్థవంతంగా నిర్వహించుట కొరకు జిల్లా అధికార యంత్రాంగం అధికారులకు తగిన సూచనలు సలహాలు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖతో పాటు ఇతర ముఖ్యమైన శాఖల అధికారులు,అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 14న ఏలూరు 3వ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 14న స్థానిక మూడవ డివిజన్ నవాబుపేట కెనాల్ రోడ్డులో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు టిడిపి ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన కరపత్రాలు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.టిడిపి ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ మాట్లాడుతూ స్థానిక మూడో డివిజన్ నవాబ్ పేట కెనాల్ రోడ్డు గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ చనపతి వెంకటరమణ, యు.రూపేష్, జాలా శివశంకర్, వీరబత్తిన రత్తయ్య,నక్క సురేష్,పుల్లా ప్రసాద్,తూమాటి విక్రం,పి. పండు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగాన్ని కాపాడాలి - రొయ్యల రైతులను ఆదుకోవాలి : సిపిఎం




ఏలూరు,మేజర్ న్యూస్ : ఆక్వా రంగాన్ని కాపాడాలని, రొయ్యల రైతులను ఆదుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం ప్రతీకార సుంకాల పేరుతో భారత్ ప్రభుత్వంపై పెట్టిన భారం ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఆక్వా రైతాంగం పై తీవ్రమైన ప్రభావం చూపిందని, తద్వారా రొయ్యల రైతులు నష్టాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఏప్రిల్ 6 నుండి 27శాతం అదనంగా ప్రతీకార సుంకాలు విధించిన ఫలితంగా రొయ్యల ధరలు విపరీతంగా పడిపోవడంతో పాటు నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం కేవలం 100 కౌంట్ కి చెందిన రొయ్యల ధర 220 రూపాయలకు కొనాలని నిర్ణయించినా, వ్యాపారులు సిండికేటుగా మారి 200 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి అమెరికా వంటి దేశాలకు 30, 40 కౌంట్లు కలిగిన రొయ్యలను మాత్రమే ఎగుమతి చేస్తుంటారని అయితే ప్రభుత్వము మిగిలిన 30 నుండి 90 కౌంట్ కలిగిన రొయ్యల ధరలను ప్రకటించకపోవడం రైతాంగంలో గందరగోళం కలిగిస్తుందని అన్నారు. అమెరికాతో సత్సంబంధాలు నడుపుతున్నామని, ట్రంప్ తన స్నేహితుడని చెప్పుకునే మోడీ ట్రంప్ విధించిన సుంకాలపై మాట్లాడుకపోవడం విడ్డూరమన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం మౌనం విడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని, అన్ని కౌంట్లకు చెందిన రొయ్యల ధరలు నిర్ణయించాలని,ఆ నిర్ణయం మేరకే వ్యాపారులు కొనుగోలు చేసేలా చూడాలని, ఫీడ్ కూడా నాణ్యమైనది, తక్కువ ధరకే అందించాలని వారు డిమాండ్ చేశారు.

# పెంచిన గ్యాస్,డీజిల్ ,పెట్రోల్ ధరలను రద్దు చేయాలి

– రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
– సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ,ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్నా




ఏలూరు,మేజర్ న్యూస్ : కేంద్రంలో మోడీషా సర్కార్ పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను రద్దు చేయాలని కోరుతూ బుధవారం పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ ప్రపంచంలో ముడుసమురు ధరలు పెరగకపోయినా అమాంతంగా ధరలు పెంచి భారతదేశ ప్రజల ఆర్థిక వ్యవస్థను మరింత కుదేలయ్యే విధంగా ప్రజలపై పెనుభారం మోపుతూ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో రమారమిగా 40 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పనిచేస్తుంటే వారికి పని భద్రత లేదు సరైన ఉపాధి లేదని పేర్కొన్నారు. పిడిఎస్‌యు జిల్లా ప్రెసిడెంట్ కాకి నాని మాట్లాడుతూ ప్రజలపై భారం వేస్తూ పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐఎఫ్‌టియు ఏలూరు నగర సహాయ కార్యదర్శి గడసల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నగర ఉపాధ్యక్షులు దుళ్ల వీరి నాయుడు,నాయకులు పల్లి గంగరాజు,నవ్వుడు నెహ్రూ బాబు, విజయ్, కోరాడ అప్పారావు, రచీటి జాను,దుర్గారావు,లి దేవేంద్ర, నాగులు, సాయి, చల్లా శ్రీను, జి రమణ, మజీ శ్రీను, జగ్గవరపు రమణ, జై రామ్ , సిహెచ్ నాగేశ్వరరావు,కోట శ్రీను, బిబుజ్జి, ఎం పోలయ్య, జి లోవరాజు, ఎస్ అప్పారావు, ఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే వేదిక : ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం చేయడం కోసం మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ మండల స్థాయి అధికారులు, టీడీపీ జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు,పోరాటాల ఆదర్శంగా తీసుకోవాలి




ఏలూరు,మేజర్ న్యూస్ : భూమికోసం, భుక్తి కోసం దేశవ్యాప్తంగా సాగిన పోరాటాలకు నాయకత్వం వహించిన సిపిఐ అగ్ర నాయకులు,మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను, పోరాటాలను నేటి కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం కార్యదర్శిగా పనిచేసి ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి కృషిచేసిన చంద్ర రాజేశ్వరరావు మహనీయుడు అని చైతన్య పేర్కొన్నారు. చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి కార్యక్రమం జిల్లా సమితి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో బుధవారం బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాజేశ్వరరావు చిత్రపటానికి కృష్ణ చైతన్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పూలమాలవేసి నివాళులర్పించారు. డాంగే మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి రాజేశ్వర రావు చేసిన కృషి మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1968లో భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్(బీకేయం యూ) ను దేశంలో నిర్మించి 1972లో భూసంస్కరణల చట్టం సాధించడం ద్వారా లక్షలాది ఎకరాల మిగులు భూములను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి రాజేశ్వరరావు అని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు పుప్పాల కన్నబాబు, సన్నేపల్లి సాయిబాబు,కొండేటి బేబీ,కడుపు కన్నయ్య, పల్లెం కిషోర్,నాగంఅచ్యుత్,బుగత జగనాథరావు, ఏఅప్పలరాజు,బళ్ళ కనకదుర్గారావు,యర్రా వెంకటేశ్వర్లు, కొల్లూరి సుధారాణి,ఉప్పులూరి లక్ష్మి, భవాని,కనుక జగన్,బేత శంకర్,ఎం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



చింతలపూడి ,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల స్కూల్ ప్రాంగణంలో జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలు,ఆటపాటలతో అలరించారు. ప్రధానోపాధ్యాయులు టి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మరో గొప్ప మెట్టు ఎక్కారు. విజ్ఞానం, విలువలు,విజయం పట్ల మాకు గల నిబద్ధతకు ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ప్రతీకగా నిలిచిందని జోనల్ ఇంచార్జు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏ.జి.ఎం .పార్థసారథి,ఆర్.ఐ ఉదయ్ భాస్కర్,కొ-ఆర్డినేటర్ వెంకటేశ్వర రావు,జోనల్ ఇంచార్జ్ కవిత రాజేశ్వరి,షమ్మి,ఏ.వో రవీంద్ర, డీన్. మధు బాబు, ప్రైమరి ఇంచార్జ్ ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతుకు నష్టం

– కల్లాల్లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన రైతు సంఘం నాయకులు



ఉంగుటూరు, మేజర్ న్యూస్ : అకాల వర్షం వలన కల్లాల్లో తడిచిన ధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉంగుటూరు మండలం కైకరంలో బుధవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ అకాల వర్షం వలన ధాన్యం తడిచి ఆరబెట్టడానికి,బరకాలకు అదనపు ఖర్చులు అవడం వలన రైతుల ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వెంటనే గోనె సంచులు అందించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వాతావరణ మార్పులతో కళ్ళలో ఉన్న ధాన్యాన్ని తడవకుండా రక్షించుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీపై తార్పాలిన్లు అందించాలని కోరారు. తేమశాతం,తూకాలలో రైతులు ఇబ్బంది పడకుండా రైతు సేవా కేంద్రంలో నిర్ణయించిన తేమశాతం,తూకం ఆధారంగా రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు. ఈక్రాప్ నమోదులో కౌలు రైతు పేర్లు నమోదు కాలేదని,కౌలు రైతుల పేర్లతో ధాన్యం కొనుగోలు చేసివారి బ్యాంకు అకౌంట్స్‌కు నగదు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొన శ్రీనివాసరావు,జి.శ్రీరామ మూర్తి,జి.సూర్యారావు, శానం వీరరాఘవులు పలువురు రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న చలానాలను వెంటనే చెల్లించాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : వాహనాలకు పెండింగ్‌లో ఉన్న చలానాలను వెంటనే చెల్లించాలని ఏలూరు ట్రాఫిక్ సి లక్ష్మణరావు సూచించారు. ఈ మేరకు ఏలూరు నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కొన్ని వాహనాలకు చలానాలు పెద్ద మొత్తంలో పెండింగ్ ఉన్నాయని వాటిని గుర్తించి చలానాలను చెల్లించే ప్రక్రియలో భాగంగానే ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ సిఐ తెలిపారు. చెల్లించని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయనతోపాటు ట్రాఫిక్ సార్జెంట్ వెంకటేష్ ఉన్నారు.

# తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ అమలు





**- ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయం**

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,జేసి ధాత్రిరెడ్డి**

**దెందులూరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, జూన్లో వచ్చే తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వ పెట్టుబడి సాయంగా 20 వేల రూపాయలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పోతునూరు కొవ్వలి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.ఈసందర్భంగా సబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన పవర్ టెల్లర్లను ధాత్రి రెడ్డితో కలిసి రైతులకు అందించారు. అనంతరం పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అంతా కూడా ఎంతో నిశ్చింతగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. దాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించిన 24 గంటల్లోగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యేలాగా చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా జూన్ నుంచి అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ పథకానికి కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలాగా కౌలు రైతుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న చిన్నా సన్నకారు కౌలు రైతుల వివరాలు కూడా నమోదయ్యే విధానం అంశంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అంతా ప్రత్యేక చొరవ చూపించాలి అని ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో స్థానికరైతులు,పలువురు టిడిపి,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది,స్థానిక సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఏడాదికి 150 రోజులు పనులుకల్పించాలి



**యలమంచిలి,మేజర్ న్యూస్:** గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఏడాదికి 150 రోజులు పను లను కల్పించాలని. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి డిమాండ్ చేశారు. మండలంలోని చించినాడ గ్రామంలో బుధవారం ఉపాధి కూలీల సమస్యలను జార్జి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఏడాదికి 150 రోజులు పనులు కల్పించాలని కోరారు. మండు టెండలో కష్టపడి పని చేస్తున్న కూలీలకు సకాలంలో వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్, మల్లుల మధన్ మోహన్,కోరం వెంకటేశ్వరరావు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 11న పోణంగి, వెంకన్న ట్యాంక్ ఫీడర్స్‌లలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మండలం ,33/11 కేవి సబ్ స్టేషన్ పవర్ పేట సెక్షన్ పరిధిలో 11కేవి పోణంగి, వెంకన్న ట్యాంక్ ఫీడర్స్‌లలోని చెట్లు కొమ్మలను తొలగిచుటకు, లైన్లకు మరమ్మతు చేయుటకు ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.యం.అంబేద్కర్ తెలిపారు.

కనుక పవర్‌పేట సెక్షన్ ఏలూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పడమర వీది,వంగాయ గూడెం, గొల్లయ గూడెం,గులాబీ తోట,కొబ్బరి తోట, సుబ్రహ్మణ్యం కాలనీ,గాంధీ కాలనీ, కాన్సర్ హాస్పిటల్, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం





**- రూ.1 కోటితో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతమనేని**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి లేక దెబ్బతిన్న గ్రామాలను తిరిగి సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పోతునూరు పంచాయతీ పరిధిలోని ఉండ్రాజవరం సహా పోతునూరు గ్రామాల్లో సుమారు రూ.కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న పలు సిసి రోడ్లకు బుధవారం ఉదయం స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతునూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేనికి మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు)ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల నుంచే గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉండ్రాజవరం గ్రామంలో 23 లక్షల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా, పోతునూరు గ్రామంలో వినాయకుని ఆలయం మరో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు పోతునూరు పరిధిలో కోటి రూపాయలు నిధులను వెచ్చించి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టినట్టు ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీల అధ్యక్షులు,గ్రామ పార్టీల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జులు, సహకార సంఘాల చైర్మన్లు,మాజీ చైర్మన్లు,నీటి సంఘాల చైర్మన్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొణిదల మార్క్ శంకర్ బాబు త్వరగా కోలుకోవాలి

**- మార్కండేయ స్వామి ఆలయంలో అప్పల నాయుడు ప్రత్యేక పూజలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సింగపూర్ టొమాటో స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి,జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదల మార్క్ శంకర్ బాబుతో పాటు మిగిలిన 18 మంది చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు బుధవారం శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మార్క్ శంకర్ పేరు మీద ప్రత్యేకంగా అభిషేకాలు అర్చనలు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఎప్పుడూ దేశం బాగుండాలని, సమాజం బాగుండాలని పదిమంది మంచి కోరే పవన్ కళ్యాణ్ ఇంట ఇలా జరగటం బాధాకరమన్నారు. కష్టాల్లో ఉన్నవారిని సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న వారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే మెగా ఫ్యామిలీలో ఇలాంటి ప్రమాదం జరగడం పట్ల రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఆవేదన ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు ఎర్రించి ధర్మేంద్ర,బోండా రాము నాయుడు, కూనిశెట్టి మురళీ కృష్ణ,గొడవర్తి నవీన్,బుద్ధా నాగేశ్వరరావు, వెలగా గాయత్రి, స్థానిక 12వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ ఇఇలు,డిఇలు, ఎఇలు, తహసిల్దార్ లు,ఎంపీడీవోలతో బలహీనవర్గాల గృహ నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కట్టుకోవాలనేది జీవితకాలం కల అని, వారి కలను మీ ద్వారా నెరవేర్చేందుకు కృషి చేయడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్థిక భారంతో ఉన్న మధ్యతరగతి కుటుంబాల కలలను నెరవేర్చడానికి అదనపు సహాయాన్ని అందిస్తున్నదని ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలు సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ,బిసి వర్గాలకు రూ.50 వేలు,ఎస్టి వర్గాలకు రూ.75వేలు అదనపు సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొన్ని మండలాల్లో గృహ నిర్మాణాల పురోగతి చాలా తక్కువగా ఉందని అసహనాన్ని వ్యక్తం చేశారు. మన జిల్లాలో ఆర్థికంగా కొంత ఖర్చు పెట్టుకోగలిగిన పరిస్థితి ఉన్న గృహ నిర్మాణాలలో వేగం ఎందుకు లేదని ప్రశ్నించారు. మన జిల్లా గృహ నిర్మాణాల ప్రగతిలో రాష్ట్రంలోనే క్రింద నుండి 12వ స్థానంలో ఉందని ఇది సరైనది కాదని హెచ్చరించారు. రానున్న పది రోజుల్లో రాష్ట్రంలో కనీసం 10వ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు.తహసిల్దారులు,ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పర్యటించి స్టేజ్ కన్వర్షన్ కు కృషి చేయాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుండి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం

- ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదు
- రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన ఎమ్, వెంకటధర్మ విజయవాడ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ముఖ్యమంత్రి సహాయనిధినుండి ఆర్ధిక సహాయం కోరగా కేవలం 24 గంటలో గడవకముందే రూ.70వేల ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఎల్ఓసి ను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థ సారథికి బాధిత కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలను తెలుపుకున్నారు. నాణ్యమైనమందులు,మెరుగైన వైద్యం అందిస్తానని, భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారధి మేలును ఎప్పటికీ మరువలేనీదన్నారు. వెంకటధర్మ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని మాట ఇచ్చిన 24 గంటల్లో ప్రభుత్వం నుండి ఆర్ధిక సహాయం అందించడం ఆనందంగా ఉందని వెంకటధర్మ కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిది పేదవాడికి ఒక వరం లాంటిదని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి అన్నారు, వెంకటధర్మ గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసారని, గొప్ప క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసారని మంత్రి అన్నారు,ధర్మ తెలుగుదేశం పార్టీలో తన వంతు సేవ చేస్తున్నారని అలాంటి కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.

# పలువురిని పరామర్శించిన జనసేన నేతలు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నరసాపురం, మెట్ట గూడెం, ముత్యాలమ్మపేట, గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలుకుటుంబీకులను బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చినజనసేననాయకులు.

ఈ సందర్భంగా మండల జనసేన అధ్యక్షులు అడప నాగరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో జనసేన ఎప్పుడు ముందుంటుందని. జనసేన సభ్యత్వం ఉండి ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు రూ.5లక్షలు నగదు అందజేస్తే కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు.జనరల్ డెత్ అయిన వారికి ఆ కుటుంబంలో ఏదో రకంగా ఆదుకునే భాగాల్లో ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నవీన్, పాలేటి సత్తిబాబు,జయరాజు, పోతురాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయుడుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** విజయరాయి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి రాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిధిలోగల 11 కెవి బాపిరాజుగూడెం ఫీడర్ క్రొత్త బ్రేకర్ పెట్టుచున్న కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. అందువల్ల రాయుడుపాలెం సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును,కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని అంబేద్కర్ కోరారు.






# మే 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్

## కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) ఎం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 సంవత్సరంలో 4 జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం రెండవ జాతీయ లోక్ అదాలత్ మే10 వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు, కుటుంబ వివాదాల కేసులు,చెక్‌బౌన్స్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు,టెలిఫోన్ బకాయిల కేసులు ,బ్యాంకు లావాదేవీల కేసులు,ఎగ్జిక్యూషన్ పిటిషన్లు (ఇ.పి) కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరుగు తుందని తెలియ జేశారు. రాజీకి అనుకూలంగా ఉండి పరిష్కారం కాని కేసులను పర్మినెంటు లోక్‌అదాలత్ చైర్పర్సన్ ద్వారా మధ్య వర్తిత్వం నిర్వహించిరాజీ చేయడం జరుగు తుందని తెలియజేశారు.

అలాగే అన్ని కోర్టుల పరిధిలో ఫ్రీ సిట్టింగు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కేసులనుంచి విముక్తి పొందగలరని సూచించారు. మార్చి నెలలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు 5236 కేసులు రాజీ చేయడం జరిగిందని వీటిలో 4919 క్రిమినల్ కేసులు,155 సివిల్,162 వాహన ప్రమాద భీమా కేసులు,122 ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేయడం జరిగిందనితెలియజేశారు.కేసులను పరిష్కరించుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్న 15100 లేదా 08812 224555కు ఫోన్ చేసి సమస్యల పరిష్కరించు కోవచ్చని రత్న ప్రసాద్ తెలిపారు.


